జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

గురువారం | 5 | మార్చి | 2026 | పేజీలు: 12



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా

# హోలీ వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

2

వైభవంగా వేణుగోపాల స్వామి

# రథోత్సవం

వేణుగోపాలుని నామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం,

ప్రత్యేక పూజలు చేసిన మంత్రి అడ్లూరీ, రాష్ట్ర నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి,

శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి వేణుగోపాలస్వామి,రథోత్సవం కనుల పండుగగా ముందుకు సాగింది.ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి వేణుగోపాలస్వామి రథోత్సవం వైభవంగా కనుల పండుగగా ముందుకు సాగింది.రథోత్సవ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

2






సన్మానాలు సరే...

# సమస్యల సంగతేంటి?

- రెండు వారాలు గడుస్తున్న కార్యాలయం మెట్లెక్కని పాలకవర్గం
- సన్మానాలతో కాలయాపన
- అధికారుల పాలనలో అటకెక్కిన అభివృద్ధి
- హుజురా బాధ పట్టేనా.... ?





2

యువత ఉపాధి అవకాశాలు పెంచేందుకు

# ప్రత్యేక చర్యలు



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మార్చి 31 నాటికి రాఘవపూర్ లో నిర్మించిన స్త్రీ భవనాన్ని ప్రారంభించాలి

మంథని లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్

2



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా
# హోలీ వేడుకలు

వేములవాడ,మార్చి,4:ప్రజాజ్యోతి.

వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రంగుల హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పాల్గొని నాయకులతో కలిసి ఆనందంగా రంగులు చల్లుకున్నారు. సంప్రదాయ పద్ధతులతో, స్నేహభావం మరియు ఐక్యతను ప్రతిబింబించేలా హోలీ పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, హోలీ పండుగ మన సంస్కృతిలో ఐక్యత, ప్రేమ, సోదరభావానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలో వర్గ, మత భేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి జీవించాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# యువత ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**మార్చి 31 నాటికి రాఘవపూర్ లో నిర్మించిన స్త్రీ భవనాన్ని ప్రారంభించాలి**
**మంథని లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మార్చి- 04:



యువత ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. మంథనిలోని గంగపురి ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని, గౌతమి నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను, టాస్క్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ లో భాగంగా టీజిఐఐసి సంస్థ ఆధ్వర్యంలో గార్మెంట్ యూనిట్ల ఏర్పాటు చేసేందుకు వీలుగా 2 ఎకరాలు కేటాయించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. టాస్క్ సెంటర్ ద్వారా యువత మంచి శిక్షణ అందించేందుకు వీలుగా మంథని లో సెంటర్ ఏర్పాటు చేశామని, అవసరమైన పక్షంలో మరో భవనానికి కూడా విస్తరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామంలో నిర్మిస్తున్న స్త్రీ భవనం పనులను కలెక్టర్ పరిశీలించి పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులు పూర్తిచేసి మార్చి 31 నాటికి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.



# వైభవంగా వేణుగోపాల స్వామి రథోత్సవం

**వేణుగోపాలుని నామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం,**
**ప్రత్యేక పూజలు చేసిన మంత్రి అడ్లూరీ,రాష్ట్ర నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి,**

ఎండపల్లి,మార్చి 04, ప్రజా జ్యోతి,

శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి వేణుగోపాలస్వామి,రథోత్సవం కనుల పండుగగా ముందుకు సాగింది.ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి వేణుగోపాలస్వామి రథోత్సవం వైభవంగా కనుల పండుగగా ముందుకు సాగింది.రథోత్సవ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రధాన అర్చకులు ఆరుట్ల రంగాచార్యులు స్వామివారి సన్నిధిలో వేద మంత్రోచ్చారణ మధ్య తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి, ఉమ్మడి వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,శ్రీ వేణుగోపాల స్వామినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, రథోత్సవ కార్యక్రమానికి (బ్రహ్మోత్సవాలు )జాతర మహోత్సవానికి,ఆలయ కమిటీ చైర్మన్ బిసగోని సత్యం గౌడ్ సభ్యులు, గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు ఏర్పాట్లు చేశారు,రథోత్సవ కార్యక్రమంలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా స్వామివారు కొలువుతీరిన రథాన్ని లాగడానికి పోటీపడ్డారు.రథోత్సవ కార్యక్రమం సందర్భంగా ప్రతి ఏటా ఉదయాన్నే గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్,ఆలయ కమిటీ అధ్యక్షులు బిసగోని సత్యం గౌడ్, ప్రముఖులు ఎడ్లబండ్ల పోటీలను ప్రారంభించారు,ఈ పోటీలకు పలు ప్రాంతాల నుండి నుండి 27 ఎడ్ల బండ్లు పోటీలో ఆసక్తిగా పాల్గొనడం విశేషం, విజేతలుగా జగదేవ్ పేట, వేనుగుమట్ల బండ్ల సమాన సమయానికి రాగా, మొదటి రెండవ బహుమతులు సమానంగా తో మొదటి రెండవ బహుమతులగా నిలవడం,, మూడవ విజేతగా అగ్గిమల్ల గ్రామానికి చెందిన వారి ఎడ్ల బండి నిలవడం జరిగింది,సాయంత్రం కాలానికి ఎడ్లబండ్ల పోటీల విజేతలకు దాతలు ప్రముఖులచే,బహుమతులు ప్రధానం చేయడం జరిగింది,మొదటి బహుమతి దాత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చేతుల మీదుగా విజేత కు 20,000 బహుమతి , రెండవ బహుమతి దాత చాట్ల మల్లేశం చేతుల మీదుగా విజేత,కు 15000 మూడవ బహుమతి దాతలు కీర్తిశేషులు దావుల లింగయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా విజేత కు 10,000 బహుమతిని అందించడం జరుగుతుంది,రథోత్సవానికి తిలకించేందుకు సమీప ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో ఆ ప్రాంతం కిటకిటలాడింది.శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వచ్చే భక్తులకు స్వర్గీయ సాన గోపయ్య,లక్ష్మమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు,సాన భాగ్యలక్ష్మి,యాదిరెడ్డి(సిని నిర్మాత దర్శకులు, న్యాయవాది)వారి స్వగృహం నందు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించడం పట్ల భక్తులు సంతృప్తి



వ్యక్తం చేస్తున్నారు,అలాగే గుల్లకోట గ్రామ గౌడ సంఘం ప్రెసిడెంట్ గా 30 సంవత్సరాల పాటు విశిష్ఠ సేవలందించి ప్రెసిడెంట్ మల్లేశం గా పేరు గడించి, తుది శ్వాస వరకు నిస్వార్థంగా ప్రజా జీవితంలో సేవలందించిన కీర్తీ శేషులు పొన్నం మల్లేశం గౌడ్ జ్ఞాపకార్థం వారి కుమారుడు పొన్నం సత్యనారాయణ సర్కిల్ ఇన్స్పెక్టర్ భీంగల్ వారి మిత్రబృందం చే భక్తులకు మజ్జిగ మరియు మంచి నీటి పంపిణీ చేయడం జరిగింది, కాగా భక్తులకు మజ్జిగ మంచినీరు అందించడంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు,ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ఆరుట్ల రంగాచార్యులు ఆలయ కమిటీ చైర్మన్, బిసగోని సత్యం గౌడ్,గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్,ఉప సర్పంచ్ అరిగెల జయవ్వ రవి,గ్రామ ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు జల్లెల్ల కనకయ్య ఆలయ కమిటీ సభ్యులు,పంచాయతీ పాలక వర్గం సభ్యులు,వివిధ పార్టీల నాయకులు,యువజన సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# సన్మానాలు సరే... సమస్యల సంగతేంటి

**- రెండు వారాలు గడుస్తున్న కార్యాలయం మెట్లెక్కని పాలకవర్గం**
**- సన్మానాలతో కాలయాపన**
**- అధికారుల పాలనలో అటకెక్కిన అభివృద్ధి**
**- హుజురా బాధ పట్టేనా.... ?**

హుజురాబాద్, మార్చి 04, ప్రజా జ్యోతి :

కొత్తగా అధికారులు వచ్చినా.... నూతన పాలకవర్గాలు ఏర్పడిన కుల సంఘాలు, ఎల్ఐసి ఏజెంట్లు, ఆర్ఎంపీ డాక్టర్లు చేసే సన్మానాలు ఈ ప్రాంతానికి షరామాములే. కానీ, పట్టణ ప్రజలు ఎన్నికల ముందే సమస్యలను ముందు ఉంచిన పరిష్కారం వేట మాని సన్మానాలతో కాలయాపన చేస్తుంది ప్రస్తుత పాలకవర్గం. పనిచేసి మన్ననలు పొందాల్సిన వారు కేవలం అధికారం చేపట్టగానే సన్మానాల పేరుతో కాలయాపన చేస్తున్నారు. విద్య పంతులు అధికారం చేపడితే హుజురాబాద్ రూపురేఖలు మారుతాయి అనుకున్న ప్రజలకు నిరాశే ఎదురవుతుంది. పొగడ్తల వలలో చిక్కి హుజురాబాద్ అభివృద్ధి ని విస్మరిస్తున్నారు. పట్టణ ప్రజల సమస్యలపై దృష్టి సారించాల్సిన పాలకవర్గం సన్మానాల బిజీలో ఉండడం పట్ల పలువురు విమర్శిస్తున్నారు.

### రెండు వారాలు గడుస్తున్న కార్యాలయం మెట్లెక్కని పాలకవర్గం

హుజురాబాద్ మున్సిపల్ పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసి రెండు వారాలు గడుస్తున్న మున్సిపల్ కార్యాలయం వైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. ప్రజాసేవ చేసేందుకు ఎన్నికల బరిలో దిగారా... సన్మానాల తో కాలయాపన చేసేందుకు ఎన్నికల్లో పోటీ చేశారా అనే అనుమానాలను పట్టణ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా పాలకవర్గం లేకపోవడం అధికారుల పాలన కొనసాగడంతో హుజురాబాద్ పట్టణ అభివృద్ధి అగమ్య గోచరంగా మారింది. పాలకవర్గం తోనైనా సమస్యలు పరిష్కారం అవుతాయి అనుకున్న పట్టణ ప్రజలకు నిరాశే మిగిలింది.

### పాలకవర్గానికి హుజురా బాధ పట్టేనా..?

గతంలో టిడిపి హయాంలో పెద్దిరెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో, టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో హుజరాబాద్ ప్రాంత ప్రతినిధిగా ఉన్న అప్పటి ఆర్థిక శాఖ మంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి ప్రస్తుత సమయంలో కనిపించడం లేదు. గత కొంతకాలంగా అధికారుల పాలన కొనసాగడంతో హుజురాబాద్ అభివృద్ధి అటకెక్కింది. ఇప్పటికైనా అభివృద్ధి జరుగుతుందని ఆశించిన పట్టణ ప్రజలకు నిరాశే ఎదురవుతుంది. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న హుజరాబాద్ ప్రజల బాధఈ పాలకవర్గానికి పట్టేనా... అనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

### సన్మానాలు మాని... సమస్యలపై దృష్టి పెట్టాలి...
### ప్రధానంగా హుజురాబాద్ లో ఉన్న సమస్యలు ఇవే...

చిలుక వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం వలన వర్షాకాలంలో నాలుగు గ్రామాల ప్రజలకు ,05వ వార్డు ప్రజలకు, రైతులకు ,గీత కార్మికులకు, వ్యవసాయదారులకు మేలు జరుగుతుంది. విలీన గ్రామాలలో, పట్టణ శివారు ప్రాంతాలలో మౌలిక





సదుపాయాలైన సి.సి రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్లు, రక్షిత మంచినీటి సరఫరా మొదలగు అభివృద్ధి పనులు పూర్తి చేయాలి. పట్టణంలో కోతులు, వీధి కుక్కల బారి నుండి ప్రజలకు రక్షణ కల్పించాలి. క్రీడాకారులకు మినీ స్టేడియం నిర్మాణానికి కృషి చేయాలి. గ్రంథాలయానికి నూతన భవనం నిర్మించి, డిజిటల్ సేవలతో ఆధునికరించాలి. జన సమర్థం గల ప్రాంతాల్లో టాయిలెట్ల నిర్మాణం చేపట్టాలి. ఏరియా దవాఖానాలో స్కానింగ్ సేవలు ప్రవేశపెట్టి పూర్తిస్థాయిలో సెక్యూరిటీ భద్రత కల్పించాలి. ఏళ్ల తరబడి వివక్షకు గురైన పూలే-అంబేద్కర్ భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి. డంపింగ్ యార్డ్ ను జనావాసాలకు దూరంగా తరలించాలి. మోడల్ చెరువును మంచినీటితో నింపి,విహారయాత్ర ప్రదేశంగా అభివృద్ధి చేయాలి. అంబేద్కర్ విగ్రహం వద్ద ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలి. బతుకమ్మ సవుళ్ళ నుండి గుండ్ల చెరువుకు వచ్చే కాలువలో మురుగునీరు కలవకుండా చేసి కాలువను కాంక్రీట్ తో నిర్మాణం చేపట్టాలి. పట్టణ పరిధిలోని ఎస్సారెస్పీ వంతెనలపై శిధిలమైన రైలింగ్ స్థానంలో నూతనంగా రైలింగ్ నిర్మించాలి. పట్టణ శివారు ప్రాంతాల్లో భారీ వర్షాలు,వరదలకు ఇండ్లు ముంపునకు గురి కాకుండా తగు చర్యలు చేపట్టాలి.



# బుగ్గారంలో అదనపు కలెక్టర్ పర్యటన

**ఇందిరమ్మ ఇండ్లు, పాఠశాలలు, అంగన్వాడీలపై దృష్టి సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై ఆదేశాలు**





**బుగ్గారం మార్చ్ 4 (ప్రజాజ్యోతి) :**

బుగ్గారం మండల కేంద్రంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్ పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ముందుగా గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా వెంటనే పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. నిర్మాణాల నాణ్యత ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. విద్యార్థులకు పోషకాహారం నాణ్యతగా అందించాలన్నారు. అంగన్వాడీల్లో పిల్లలకు అందించే ఆహారం, శుభ్రత, రికార్డుల నిర్వహణపై సూచనలు జారీ చేశారు. బుగ్గారం జడ్పీహెచ్‌ఎస్‌లో పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన అదనపు కలెక్టర్, రాబోయే పరీక్షలకు సమగ్రంగా సిద్ధమవ్వాలని, సమయపాలన పాటించాలని సూచించారు. భవిష్యత్తు లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని కృషి చేస్తే మంచి అవకాశాలు సాధ్యమవుతాయని ప్రేరణాత్మకంగా మాట్లాడారు.

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్ష బుగ్గారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన అధికారుల సమీక్షా సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. పన్నుల వసూళ్లు 100 శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ కింద తాగునీటి సరఫరా, పారిశుధ్య పనులను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా 90 రోజుల కార్యాచరణ ప్రణాళికను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.గ్రామాభివృద్ధి, విద్యా ప్రమాణాల మెరుగుదల, తాగునీటి సమస్యల పరిష్కారంపై అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమంత్, ఎంపీఓ వాసవి, ఎంఈఓ వెంకటేశ్వర్లు,బుగ్గారం సర్పంచ్ శ్రీమతి నక్క రాజవ్వ, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి అక్బర్,తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ గుడికి మైక్ సెట్ విరాళం

**సుల్తానాబాద్ మార్చ్ 4 (ప్రజా జ్యోతి) :**



ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలోని ఎల్లమ్మ గుడికి మైక్ సెట్‌ను ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల గుళ్లకు ఇప్పటివరకు 116 మైక్ సెట్లు అందజేసినట్లు తెలిపారు. గుడి కమిటీ అభ్యర్థన మేరకు వెంటనే స్పందించి మైక్ సెట్ అందించడం ఆనందంగా ఉందన్నారు. మైక్ సెట్ అందజేసినందుకు గుడి కమిటీ సభ్యులు డాక్టర్ సదయ్య గౌడ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర బాణయ్య గౌడ్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, మూల హరీష్ గౌడ్, బుర్ర రమేష్ గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, వెగోళం మల్లికార్జున్ గౌడ్, బాలసాని రమేష్ గౌడ్, పదాల శంకర్ గౌడ్, మారేడుగొండ సదయ్య గౌడ్, పదాల మల్లేశం గౌడ్, మూల మొండయ్య గౌడ్, బుర్ర లచ్చన్న గౌడ్, గర్వంద సతీష్ గౌడ్, పొన్నం సంపత్ గౌడ్, శేఖర్ గౌడ్, పరశురాములు గౌడ్, బుర్ర సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులకు సన్మానం

**చొప్పదండి, మార్చి 4 ( ప్రజా జ్యోతి):**



చొప్పదండి వాకర్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు గుర్రం సంజీవరెడ్డి, అధ్యక్షులు తాటిపెల్లి అంజయ్య అధ్వర్యంలో బుధవారం నూతనంగా ఎన్నికైన మున్సిపాలిటీ పాలక వర్గానికి సన్మానం చేశారు. చైర్ పర్సన్ వడ్లూరి సరిత-శ్రీనివాస్,వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస-గంగయ్య,అన్ని వార్డుల పాలకవర్గ సభ్యులను వాకర్స్ క్లబ్ తరుపున ఘనంగా సన్మానించారు. వాకర్స్ క్రీడా మైదానంలో నడకదారులు ఇబ్బందులు పడుతున్న సమస్యలను వారి దృష్టి తీసుకురాగా సమస్యలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. వాకింగ్ ట్రాక్ కొరకు అదనంగా నిధులు మున్సిపాలిటి నుండి వ్యయం చేయుటకు బాధ్యత తీసుకుంటామని చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ హామీ ఇచ్చారు.సమస్యలను తీరుస్తామని మున్సిపాలిటి పాలకవర్గం ప్రకటించినందుకు వాకర్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపింది.ఈ కార్యక్రమం లో క్లబ్ కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి దండె లింగన్న, కోశాధికారి దూస రాము, ఉపాధ్యక్షులు మహేశుని మల్లేశం, యేలిగేటి సురేష్, సంయుక్త కార్యదర్శి సిరిపురం తిరుపతి, మొలుమూరి రమేష్, కమిటీ సభ్యులు కాసం శ్రీనివాస్, యెన్నం లహరి, సిరిపురం ఆనందం, చీకట్ల కుమార్, తొడుపునూరి లక్ష్మయ్య, మంచికట్ల విఠల్, ఎలిగేటి నాగరాజు, బొద్దుల కిషన్, వాకర్స్ క్లబ్ సభ్యులు కోడూరి క్రిష్ణమూర్తి, పెద్ది లక్ష్మీకాంతం, కోటగిరి అజయ్, గర్షకూర్తి భీమయ్య, నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హోలీ వేడుకలు

**కొడిమ్యాల, మార్చి 04,(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని అంగడిబజార్ ఆవరణలో బుధవారం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో యువకులు ఉత్సాహంగా పాల్గొని, డీజే పాటల హోరులో రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేశారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు, ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య, వార్డు సభ్యులు,యువకులు పాల్గొన్నారు.

# కోయంబత్తూర్ ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్ఛేంజ్ కు యువకుల ఎంపిక

**చొప్పదండి, మార్చి 4 (ప్రజాజ్యోతి):**





కోయంబత్తూర్ లో జరిగే ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ కు చొప్పదండి పట్టణం లోని నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చల్లా అనూష్, జాగిరి రాజేందర్ ఎంపికైనట్లు డివైఓ రాంబాబు తెలిపారు. జిల్లా నుంచి అనూష్ , రాజేందర్ మాత్రమే ఎంపికైనట్లు తెలిపారు. మై భారత్ మేరా యువభారత్, నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ప్రభుత్వం ఈ అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. కోయంబత్తూర్ లో ఈ నెల 9 నుంచి 13 వరకు జరిగే కార్యక్రమంలో పాల్గొని మన ప్రాంత ప్రతిభను చాటనున్నారు.

# అంగన్వాడిలో ఈసీసీఈ డే వేడుకలు

**కథలాపూర్, మార్చి 4(ప్రజాజ్యోతి):**

మండలంలోని సిరికొండ అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ డే వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో బుధవారం చిన్నారులతో పాటలు, నృత్యాలు, కథల చెప్పడం వంటి కార్యక్రమాలు చేపట్టి, ప్రాథమిక విద్య ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ముదాం రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారుల మానసిక, శారీరక అభివృద్ధికి ఈసీసీఈ కీలకమని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను నిరంతరం అంగన్వాడీకి పంపించి, వారి భవిష్యత్‌కు బలమైన పునాది వేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎం మంజుల, ఎం.ఎల్.హెచ్.పి మమత, ఆశ రత్న, అంగన్వాడి టీచర్లు ప్రతిభ, సునంద, సోమలత, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## డిడిఎన్ రాష్ట్ర కన్వీనర్‌కు ఘనసన్మానం చేసిన పర్వతగిరి ప్రశాంత్ శాస్త్రి

ఎండపల్లి, మార్చి 04,ప్రజా జ్యోతి,

డిడిఎన్ అర్చక సంఘం నూతన రాష్ట్ర కన్వీనర్ గా నియమితులైన నాగరాజు మహేంద్ర చారికి ఉమ్మడి వెల్గటూర్ మండలాల ధూప దీప నైవేద్య అర్చకుల మండల అధ్యక్షులు పర్వతగిరి ప్రశాంత్ శాస్త్రి ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు,ఈ సందర్భంగా మహేంద్ర చారి మాట్లాడుతూ ధూప దీప నైవేద్య అర్చకుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అర్చక గుర్తింపు కార్డులు అతి త్వరలో అందరి సహాయ సహకారంతో రాష్ట్ర దేవాలయ శాఖ సంబంధిత అధికారుల ద్వారా అందరికీ గుర్తింపు కార్డు అందే విధంగా అతి త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో పలువురు డిడిఎన్ అర్చకులు పాల్గొన్నారు,

## వేములవాడలో ఘనంగా హోలీ వేడుకలు

వేములవాడ,మార్చి,4:ప్రజాజ్యోతి.





వేములవాడ పట్టణంలో హోలీ పండుగను, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. రంగుల పండుగ సందర్భంగా యువత, మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొని ఒకరికి ఒకరు రంగులు చల్లి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకల్లో మాజీ జిల్లా బీజేపీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మంలో ముఖ్యమైన పండుగల్లో హోలీ ఒకటని పేర్కొన్నారు. హోలీ పండుగ ప్రేమ, ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. సాంప్రదాయబద్ధంగా హోలీ వేడుకలను జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చిన ఆయన, అందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## కొడిమ్యాలలో ఘనంగా లైన్‌మెన్ దివాస్ వేడుకలు

కొడిమ్యాల,మార్చి 04,(ప్రజాజ్యోతి):

మండలంలో లైన్‌మెన్ దివాస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మల్యాల అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మాట్లాడుతూ విధుల నిర్వహణలో భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని సిబ్బందికి సూచించారు. ప్రమాదాల నివారణకు అప్రమత్తత అవసరమన్నారు.జగిత్యాల సూపరింటెండెంట్ ఇంజనీర్ సూచనల మేరకు ఉద్యోగులు జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. 2025లో ఉత్తమ సేవలందించిన సెక్షన్‌గా కొడిమ్యాల విభాగం అవార్డు అందుకున్న విషయాన్ని గుర్తుచేస్తూ సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, సబ్ ఇంజనీర్‌తో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మార్వోకు బీజేపీ వినతి రైతుబంధు విడుదల, సాగునీటి సమస్యల పరిష్కారం కోరుతూ మెమోరాండం

ముస్తాబాద్, మార్చి 4 ( ప్రజా జ్యోతి ):



భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ అధ్యక్షులు సొల్ల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో స్థానిక ముస్తాబాద్ తహసీల్దార్ (ఎమ్మార్వో) కి వెమోరాండం సమర్పించారు. గత రెండు సీజన్లుగా రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు నిధులను విడుదల చేయకపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం తన మొండి వైఖరిని మార్చుకుని రెండు పంటలకు ఇవ్వాల్సిన రైతు భరోసా మొత్తాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ముస్తాబాద్ మండలానికి మల్లన్న సాగర్ 12 ప్యాకేజ్ కెనాల్ ద్వారా నీటిని సమృద్ధిగా అందించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న కెనాల్ మరమ్మత్తులను తక్షణమే చేపట్టాలని కోరారు. రాబోయే మండుటెండల్లో రైతులకు ఆ కెనాల్ ద్వారా సాగునీరు అందేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ముస్తాబాద్ లింగంకుంట ద్వారా తాగు నీరు మరియు సాగు నీరు అందించేందుకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు మెరుగు అంజాగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, ఆవునూర్ సర్పంచ్ నక్కదాసరి రవీందర్, ఉపసర్పంచ్ దగ్గు భవిత-నవీన్, శక్తి కేంద్ర ఇంచార్జులు మెంగని మహేందర్, వరి వెంకటేష్, కటకం మహేష్, మండల ఉపాధ్యక్షులు చికోటి మహేష్, కాసోడి రమేష్, చిట్టినేని శ్రీనివాస్ రావు, బాధ నరేష్, చిగురు వెంకన్న, రవి, సర్దాని, పొన్నాల సత్యం రెడ్డి, నందం, కనకయ్య, తిరుపతి, పెద్దూరి శ్రావణ్, నర్ర ప్రశాంత్, గుడికందుల మహేందర్ రెడ్డి, గూడ బాల్ రెడ్డి, ఆకాష్, గూడ మహేందర్, వెంకటేష్, సోషల్ మీడియా కో-కన్వీనర్ ధన్యోకుమార్ తదితర బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర మార్చి 04: (ప్రజా జ్యోతి)



గంగాధర మండలం ర్యాలపల్లిలో ఇందిరమ్మ లబ్ధిదారురాలు బొజ్జ సునీత తిరుపతి గృహప్రవేశం కార్యక్రమానికి బుధవారం ముఖ్యఅతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు సునీత దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి నియోజకవర్గం లో రెండేళ్లలోనే అర్హులైన లబ్ధిదారులకు 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మందికి ఇందిరమ్మ ఇండ్లను అందజేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లో నిరుపేదల సొంటింటి కలను నిజం చేస్తామని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో నిరుపేదల కోసం ఒక్కటంటే ఒక్కటి కూడా కట్టించలేదని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో నాటి కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇండ్లు రాణి నిరుపేదలు ఆందోళన చెందవద్దని, రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# ఘనంగా హోలీ సంబరాలు

## - వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

మెట్ పల్లి, మార్చి 4 (ప్రజా జ్యోతి):



హోలీ పండుగ సందర్భంగా మెట్ పల్లిలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పట్టణంలోని పలు ప్రాంతాల్లో యువత, మహిళలు, చిన్నారులు ఆనందోత్సాహాలతో హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ స్నేహభావాన్ని చాటుకున్నారు. ఈ వేడుకల్లో మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కుమార్ ప్రత్యేకంగా పాల్గొని ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. పలు రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాలు, యువజన సంఘాల ప్రతినిధులతో కలిసి వారు రంగులు చల్లుకుంటూ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ హోలీ పండుగ ఐక్యతకు ప్రతీక అని, భేదాభిప్రాయాలను మరచి అందరూ స్నేహభావంతో కలిసి జీవించాలని పిలుపునిచ్చారు. వైస్ చైర్మన్ నవీన్ కుమార్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని ఆకాంక్షించారు. వేడుకల్లో పట్టణానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, సంఘాల ప్రతినిధులు పాల్గొని ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. మొత్తం మీద మెట్ పల్లిలో హోలీ పండుగ ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిసింది.

# అల్ఫోర్స్ విద్యార్థులకు జాతీయ స్థాయి ప్రథమ ర్యాంకు

కరీంనగర్ టౌన్, మార్చి 4( ప్రజాజ్యోతి )

స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు ప్రతిష్టాత్మక చింతన మ్యాథ్స్ ఒలంపియాడ్ జాతీయ స్థాయి పోటీలలో అత్యుత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు గౌరవం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సభకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణిత శాస్త్రంలో పట్టు సాధిస్తే విద్యార్థులు అద్భుతాలు సృష్టించగలరని, సమాజంలో అగ్రగాములుగా నిలవగలరని పేర్కొన్నారు. విద్యార్థుల్లో గణితంపై ఆసక్తి పెంపొందించేందుకు వివిధ రకాల ఒలంపియాడ్లు, పోటీ పరీక్షలు నిర్వహిస్తూ ప్రతిభను వెలికితీస్తున్నామని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్ర, జాతీయ స్థాయిల పోటీలకు ఎంపిక చేసి ఉన్నత స్థానాలకు చేర్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఇటీవల చింతన ఒలంపియాడ్ ఫౌండేషన్ నిర్వహించిన మాథ్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు డి. సాత్విక్ (7వ తరగతి) జాతీయ స్థాయి ప్రథమ ర్యాంకు,ఏ. రీతిక (6వ తరగతి), జి. సహాన్ రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకు, కే. అతిథి కిషన్ (4వ తరగతి), ఏ. సాయి చందన (5వ తరగతి), ఎం. శ్రేయాన్ కార్తీక్ (9వ తరగతి) జిల్లా స్థాయి ప్రథమ ర్యాంకులు సాధించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందజేసి భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# బోయినపల్లి ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

### తహసీల్ కార్యాలయంలో తనిఖీ

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చి – 04 (ప్రజాజ్యోతి ) వైద్యులు, సిబ్బంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బోయినపల్లి ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ల్యాబ్, ఇన్ పేషెంట్ వార్డ్, వ్యాక్సిన్లు, ఓపీ రిజిస్టర్ పరిశీలించి.. సూచనలు చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు.రోజు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. గర్భిణుల రిజిస్ట్రేషన్, టీకాలు, మందుల పంపిణీపై ఆరాతీశారు. పలువురు పేషెంట్లతో మాట్లాడి .. వారి అనారోగ్య సమస్యను తెలుసుకున్నారు. పీ హెచ్ సీ పరిధిలో కొత్తగా, ఇప్పటికే మొదలు పెట్టిన హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణాల పురోగతిపై వైద్యాధికారిని ఆరా తీశారు. వాటి పై అధికారులతో మాట్లాడి పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది నిత్యం సమయానుసారంగా అందుబాటులో ఉండాలని సూచించారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని పేర్కొన్నారు.







### తహసీల్ కార్యాలయంలో పరిశీలన

మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, భూ భారతి రిజిస్ట్రేషన్ గది, కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. కార్యాలయానికి వచ్చే వారికి సేవలు అందించాలని సూచించారు. స్లాట్ బుక్ చేసుకున్న వారికి అందుబాటులో ఉండాలని ఎప్పటికప్పుడు రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేసారు. ఇక్కడ తహసీల్దార్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంజీవ నగర్‌లో సమస్యలపై సర్పంచ్ పల్లె ప్రతిమ ప్రత్యక్ష పరిశీలన

రామగిరి, మార్చి 04 (ప్రజాజ్యోతి) :

మండలంలోని రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సంజీవ నగర్‌లో నెలకొన్న పలు మౌలిక సదుపాయాల సమస్యలను స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. కాలనీలో తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ సమస్యలపై ఇటీవల స్థానికుల నుంచి ఫిర్యాదులు రావడంతో సర్పంచ్ అక్కడికి వెళ్లి పరిస్థితిని పరిశీలించి నివాసులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కాలనీలోని తాగునీటి బావి చుట్టూ ఫెన్సింగ్ నిర్మాణంతో చేపట్టాలని చిన్నపిల్లలు, పశువులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్నందున అవసరమగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే వాటర్ ట్యాంక్ చుట్టూ వర్షాకాలంలో బురద పేరుకుపోతుందని, మట్టి పోయించి స్థలాన్ని సమతలంగా చేయాలని కోరారు. మరోవైపు, కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురుగు నీరు రోడ్లపై నిల్వవుతుందని, దాంతో దుర్వాసనతో పాటు దోమల సమస్య కూడా పెరుగుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని శాశ్వత పరిష్కారం చూపించాలని సర్పంచ్‌ను అభ్యర్థించారు. స్థానికుల సమస్యలను శ్రద్ధగా విన్న సర్పంచ్ పల్లె ప్రతిమ సంబంధిత అధికారులతో చర్చించి వీలైనంత త్వరగా అవసరమైన పనులు చేపడతామని హామీ ఇచ్చారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో వార్డు సభ్యురాలు కండె లక్ష్మీ గట్టయ్య, కండే సాహితీ పోశం, స్థానిక నాయకురాలు బెజ్జాల భవాని తిరుపతి, పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# స్వచ్ఛ భారత్ అభియాన్‌పై వ్యాస రచన పోటీలు

కథలాపూర్, మార్చి 4(ప్రజాజ్యోతి):



స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమం ఉద్దేశించి మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో వ్యాస రచన పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు ఈ పోటీలను ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు మార్గం అనిత తెలిపారు. పరిశుభ్రమైన పాఠశాల, పరిశుభ్రమైన గ్రామం కోసం అందరూ కలిసి కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులు అనిత పిలుపునిచ్చారు. పోటీల్లో విద్యార్థులు పాల్గొని స్వచ్ఛత ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కోరుట్ల ఏరియా వైద్యుడు డా. వినోద్ కుమార్ చేతులమీదుగా విజేతలకు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహుని కల్యాణం



కథలాపూర్, మార్చి 4(ప్రజాజ్యోతి):

మండల పరిధిలోని పోతారంలో లక్ష్మీనరసింహుని కల్యాణం ఘనంగా నిర్వహించారు. పోతారం గ్రామానికి చెందిన పాలెపు పెద్ద నరసయ్య, పాలెపు నరేష్, పాలెపు లక్ష్మణ్ ఆధ్వర్యంలో అర్చకులు సీతారాం వైదిక నిర్వహణలో బుధవారం శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణ తంతు జరిపించారు. మంత్రోచ్చారణల మధ్య కంకణ బంధనం, మాంగల్యధారణ కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తాయి. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# వెల్గొండ మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన వేముల సుభాష్

బుగ్గారం మార్చి 04 (ప్రజాజ్యోతి)

బుగ్గారం మండలం వెల్గొండ గ్రామ మాజీ సర్పంచ్ కొండపల్లి సంతోష్ రావు తల్లి మరణించిన విషయం తెలుసుకున్న వేముల సుభాష్, బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సంతోష్ రావు మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కష్టసమయంలో పార్టీ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, వెల్గొండ సర్పంచ్ నీలం నందిని సంతోష్, చిన్నాపూర్ సర్పంచ్ గట్టు శారద గంగారం, తాడెపు లింగన్న, గ్రామ శాఖ అధ్యక్షులు కస్తూరి మల్లేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కార్పొరేటర్ భాస్కర్‌కు శాలువాతో ఘనంగా సన్మానం



ధర్మారం, మార్చి4 ( ప్రజాజ్యోతి న్యూస్):

మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో కరీంనగర్ కిసాన్‌నగర్ 28వ డివిజన్ లో గెలుపొందిన కార్పొరేటర్ భాస్కర్ నాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా భారత రత్న, రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ధర్మారం మండలంలోని బంజారుపల్లి గ్రామానికి చెందిన భాస్కర్ నాయక్ కార్పొరేటర్‌గా ఎన్నిక కావడం మండల ప్రజలకు గర్వకారణమని స్థానిక నాయకులు తెలిపారు. గత 30 సంవత్సరాలుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజాభిమానాన్ని సంపాదించారని పేర్కొన్నారు. ఆయన మరింత ఉన్నత పదవులు సాధించి ప్రజలకు సేవ చేసే అవకాశం రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భాస్కర్ నాయక్ మాట్లాడుతూ తనను సన్మానించిన సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవా దళ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొల్లి.స్వామి ,ఖమ్మర్ ఖాన్ పేట సర్పంచ్ మహేష్, నర్సింగాపూర్ సర్పంచ్ కొమురయ్య, పేర్కపల్లె సర్పంచ్ గొల్ల కృష్ణ, ఖమ్మర్ ఖాన్ పేట కె తండా సర్పంచ్ వాగ్య నాయక్, ఎర్రగుంటపల్లి సర్పంచ్ దూడ తిరుపతి, మాజీ ఎంపీటీసీ బద్దం అజయపాల్ రెడ్డి, కుమార్ నాయక్, బెక్కం అంజయ్య, కుంటల నర్సయ్య, కెపి శేఖర్, బుట్టి సాగర్ (సంతోష్), ఆటో యూనియన్ అధ్యక్షుడు మందపల్లి శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

కరీంనగర్ క్రైం,మార్చి 04,ప్రజాజ్యోతి:

అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను కరీంనగర్ రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో బొమ్మకల్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఒక ట్రాక్టర్ అనుమానాస్పదంగా కనిపించడంతో తనిఖీ చేయగా సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన దాసరి సంపత్ మానేరువాగు నుంచి అక్రమంగా ఇసుకను తవ్వి రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. వెంటనే ట్రాక్టర్‌ను సీజ్ చేసి నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు కరీంనగర్ రూరల్ సీఐ ఎ. నిరంజన్ రెడ్డి తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ఐదుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

కరీంనగర్ క్రైం,మార్చి 04,ప్రజాజ్యోతి:

నగునూరు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురిని కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. బుధవారం గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో నగునూరు గ్రామ శివారులో కొంతమంది మూడుముక్కలాట ఆడుతున్నారనే సమాచారం పోలీసులకు అందింది. దీనిపై వెంటనే స్పందించిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని తనిఖీలు నిర్వహించగా నగునూరు గ్రామానికి చెందిన ఆళ్లకుంట అంజయ్య, సూర శ్రీను, అల్లేపు రవి, కొంచెం రఘు, సూర రాజేందర్‌లు పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి రూ. 15,500 నగదు, పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి చర్యల కోసం కోర్టుకు హాజరు పరచినట్లు రూరల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

గ్రామాల్లో చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# విద్యార్థులకు షూలు బహుకరించిన రాజేందర్

## దాతల సేవలు అభినందనీయం

## హెచ్ఎం నరేందర్ రావు




ధర్మారం,మార్చి4 (ప్రజాజ్యోతి న్యూస్):

పత్తిపాక గ్రామంలో దాతల సేవలు అభినందనీయమనీ పత్తిపాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఖండేరావు పరీక్షిత్ నరేందర్ రావు అన్నారు. బుధవారం రోజున పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో ఇదే గ్రామానికి చెందిన ప్రముఖ ప్రజాప్రతినిధి ఆకుల రాజేందర్ తొంబై ఏడు మంది విద్యార్థులకు ఇరవై వేల రూపాయల విలువైన షూలను బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరేందర్ రావు మాట్లాడుతూ విద్యార్థుల అవసరాన్ని గ్రహించి విద్యార్థులందరికి ఇరవై వేల రూపాయలతో షూలు అందించటం ఎంతో అభినందనీయమన్నారు. రాబోవు కాలంలో ఇలాంటి అనేక కార్యక్రమాలకు దాతలు,ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని ఆకాంక్షించారు గ్రామ సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి పత్తిపాక ప్రాథమిక,ఉన్నత పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న చిన్నారులకు తాము ఎల్లప్పుడు తోడ్పాటు అందిస్తూ ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతి కొరకు సంపూర్ణ సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న,ఉపాధ్యాయులు గంద్రాతి శ్రీలత,అనుమల్ల శారద, సిరిపురం సునిల్, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ ఎదుల్ల ప్రేమ్ సాగర్,అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్ పర్సన్ ఏలేటి పద్మ,అంగన్వాడీ టీచర్ వినోద,దాత, ప్రజాప్రతినిధులు ఆకుల రాజేందర్, డి. రాంచందర్,ఆకుల సత్యనారాయణ,పడాల అనిల్ కుమార్, ముకుంద్, విక్కీ విశాల్,ఏలేటి లచ్చిరెడ్డి, ఆకుల లచ్చన్న,అంజలి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

కోనరావుపేట: మార్చి.04(ప్రజా జ్యోతి)



కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన ఎగదండి బాబు, నరసవ్వ (బుజ్జవ్వ)లు ఇరువురు భార్యభర్తలు ఇటీవల అనారోగ్యంతో మ-రణించగా వారి పిల్లలైనా మమత, స్వప్న, శ్వేత, సిందుజలను బుధవారం రోజున బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు , పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా తనవంతు సహాయంగా ఆర్థిక సాయం అందించారు. అలాగే వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారి వెంట సర్పంచులు కుంటెల్లి నాగ రాజు, స్వామి, జలగం అరవింద్, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, రామ్మోహనరావు, భూమారెడ్డి, కాశవేని మహేష్, వంగల శ్రీనివాస్, కాశవేని మహేష్, బాబు, సుమన్, రవి, శ్రీనివాస్, అన్వేష్, రంజిత్, పర్శరాములు, గణేష్, నాగరాజు, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.




# ఏఎన్‌సి పాఠశాలలో ఘనంగా హోలీ సంబరాలు

కరీంనగర్ టౌన్, మార్చి 4 (ప్రజాజ్యోతి )

నగరంలోని ఏ ఎన్ సి పాఠశాలలో బుధవారం హోలీ పర్వదినాన్ని పురస్కరించుకుని ఘనంగా సంబరాలు నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రామ్ రెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా కృష్ణుడి విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చిన్నారులతో కలిసి హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు సంతోష్ రెడ్డి, హరికృష్ణ మాట్లాడుతూ హోలీ పండుగ ప్రత్యేకతను వివరించి, విద్యార్థుల జీవితాల్లో ఎల్లప్పుడూ ఆనందపు రంగులు నిండాలని ఆకాంక్షించారు. తదనంతరం విద్యార్థులకు మిఠాయిలను పంచిపెట్టారు. ఉపాధ్యాయ బృందం, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొని పాఠశాల ప్రాంగణాన్ని రంగులమయం చేశారు. విద్యార్థులు ఆటలు, పాటలు, నృత్యాలతో హోలీ సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

### సమాచారం ఇవ్వాలని పోలీసుల విజ్ఞప్తి

**కరీంనగర్ క్రైం,మార్చి 04,ప్రజాజ్యోతి:**

కరీంనగర్ ఆరేపల్లి గ్రామ శివారులో బుధవారం ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆరేపల్లి గ్రామానికి చెందిన సత్యనేని తిరుపతి పత్తి చేనులో సుమారు 60 సంవత్సరాల వయస్సు గల పురుషుడి మృతదేహం కనిపించిందని పేర్కొన్నారు. మృతుడు తెల్లని గడ్డం కలిగి ఉండగా,తెల్లని బనియన్,తెల్లని ప్యాంటు ధరించి ఉన్నట్లు తెలిపారు. ఆయన ఎవరో గుర్తించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ వ్యక్తి ఆచూకీ గురించి ఎవరైనా సమాచారం తెలిసినట్లయితే కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సీఐ ఏ. నిరంజన్ రెడ్డి కోరారు. సమాచారం అందించేందుకు ఫోన్ నంబర్ 87126 70764కు సంప్రదించాలన్నారు,



## లైన్ మెన్‌లను సన్మానించి ప్రశంస పత్రాలు అందజేత.

**ధర్మారం, మార్చి 4 ( ప్రజా జ్యోతి న్యూస్):**

ధర్మారం మండలం ఖిలావనపర్తి సెక్షన్‌లో బుధవారం లైన్ మెన్ దివాస్‌ను పురస్కరించుకుని సిబ్బందిని ఘనంగా సన్మానించారు. విద్యుత్ సరఫరా వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు నిరంతర సేవలు అందిస్తున్న లైన్ మెన్ సేవలను గుర్తిస్తూ వారికి శాలువాలు కప్పి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ కొలిపాక మహిపాల్ రెడ్డి,ఎస్ఎల్ఐ ఇమ్మానుయేల్,ఎల్ఐ అహ్మద్ షరీఫ్, ఎల్ఐ ఆనంద రావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఏఈ మాట్లాడుతూ వర్షం, గాలి,ఎండ అనే తేడా లేకుండా విధులు నిర్వహిస్తున్న లైన్ మెన్ సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు కట్టుబడి ఉంటామని తెలిపారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో భక్తిశ్రద్ధలతో హోలీ వేడుకలు

**జమ్మికుంట ,మార్చి04 ( ప్రజాజ్యోతి ):**

ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో హోలీ పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం చంద్రగ్రహణం కారణంగా ఆలయాన్ని మూసివేసిన నేపథ్యంలో, బుధవారం ఉదయం ఆలయ అర్చకులు వంశీదర్ చార్యులు ఆధ్వర్యంలో సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి అద్దాలమేడలో విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారికి, స్వామివారికి హోలీ ఆటలు ఆడిపించి, ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణం భక్తి భావంతో మార్మోగింది.



# వెదురుగట్టలో వైభవంగా శ్రీ వెంకటేశ్వర రథోత్సవం

### పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మేయర్ కొలగాని శ్రీనివాస్

**చొప్పదండి మార్చి 4 ( ప్రజాజ్యోతి):**



చొప్పదండి మండలం వెదురుగట్ట గ్రామంలో ప్రతి యెడు లాగే ఈ యెడు కూడా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తుల గోవింద నామస్మరణతో పరిసరాలు మారుమోగగా, స్వామివారిని ప్రత్యేక రథంపై భక్తులు దర్శించుకున్నారు. ఈ వేడుకను వీక్షించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కన్నుల పండుగ గా జరిగింది. ఈ కార్యక్రమనికి స్థానిక శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు మేడిపల్లి సత్యం, కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ లు వేరువేరుగా హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు జరిపించి తీర్థ ప్రసాదాలు అందించారు. పూజ కార్యక్రమ అనంతరం వారిని సన్మానించారు. గ్రామ సర్పంచ్ పెంచాల శ్రీనివాస్, ఉప సర్పంచ్ మారం సమత, శ్రీనివాస్ వార్డ్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి తో పాటు పురం రాజేశం,చిలుక సంజీవ్, పంతంగి ప్రభాకర్, అడ్డగుంట శంకర్, చిలుక చంద్రయ్య, జక్కుల శంకర్, పెంచాల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జర్నలిజం కోర్సు ప్రారంభం

**గంభీరావుపేట మార్చ్ 4 (ప్రజా జ్యోతి) :**



గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రోజు-నజర్నలిజం అంటే ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాను ఉపయోగించి ప్రపంచవ్యాప్తంగా, వార్త లక్షణాలు,వార్తనిర్మాణం, లీడ్ ఎడిటింగ్, వార్త కథనాలు, వార్త అనువాదం, ఇంటర్వ్యూలు చేసే విధానం మరియు జర్నలిజం కోసం ఉపయోగించే వివిధ రకాల మీడియా వార్తాపత్రికలు, మరియు సోషల్ మీడియా సైట్‌లు తయారు చేసే విధంగా శిక్షణ ఇచ్చి, ఉన్నత చదువులు,ఉద్యోగ,ఉపాధి అవకాశం పొందుకునే విధంగా విద్యార్థులు తయారుకావాలని ప్రిన్సిపాల్ డాక్టర్ వి. విజయ లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ వై ఆంజనేయులు, ఎన్ఎస్ఎస్ పిఓ పాక ధర్మపురి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ వి.వాణి మేడం గారు,టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణ్, డాక్టర్ ఆది విష్ణు, డాక్టర్ .కే. వి బిక్షమయ్య,ఏ.మనోహర్, బి.శ్రీనివాస్,సుచరణ్, మహేష్,కృష్ణ ప్రసాద్, జగన్నాదం, రవీందర్,రమ్య, శంకర్,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తో ఈవిద్యార్థులు పాల్గొన్నారు.

## గర్షకుర్తి లోని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే

**గంగాధర మార్చి 04: (ప్రజా జ్యోతి)**



గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఆలయ పురోహితులు, నిర్వాహకులు ఎమ్మెల్యేకు సాగర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యేలు ఆశీర్వదించి తీర్థ,ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ , స్థానిక సర్పంచ్ చిందం ఆంజనేయులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్ , రామిడి రాజిరెడ్డి, చిప్ప చక్రపాణి ,సాగి అజయ్ రావు,రాజ గోపాల్ రెడ్డి, గుండా రాజేశం, శ్రీనివాస్,మ్యాక వినోద్ తదితరులు పాల్గొన్నారు.







## బాలికలు ఉన్నత విద్యతో అన్ని రంగాల్లో రాణించాలి

### ఎమ్మార్వో ధీరజ్

**పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మార్చి 4 :**

సమాజ పురోగతికి బాలికల విద్య అత్యంత అవసరమని మండల రెవెన్యూ అధికారి (ఎమ్మార్వో) ధీరజ్ పేర్కొన్నారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలులో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో ధీరజ్ మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లల ప్రాముఖ్యతను వివరించారు. బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి స్వయం ప్రతిష్టతో అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. విద్య ద్వారా మహిళా సాధికారత సాధ్యమవుతుందని, ప్రతి బాలిక తన లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో బాలికల అభివృద్ధి అధికారి జి. కవిత, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త దయా అరుణ, లింగ సమానత్వ నిపుణురాలు జె. సుచరిత, బాలల సహాయవాణి సమన్వయకర్త బి. ఉమాదేవి, జిల్లా మహిళా సాధికారత కేంద్రం లెక్కల అధికారి ఎం. సమత, క్యాడర్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయినులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.



# అర్హత గల ప్రతి విద్యార్థి ఉన్నత విద్య కొనసాగించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రవేశాల పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి- 04:**

ఇంటర్ ఉత్తీర్ణత సాధించి అర్హత గల ప్రతి విద్యార్థి ఉన్నత విద్య కొనసాగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెద్దకాల్వలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల పోస్టర్ ను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు సమీప ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు పొందాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెద్దపల్లిలో నాణ్యమైన విద్య అందించే అనుభవజ్ఞులైన అధ్యాపకులు, విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి పథకాలు, నైపుణ్యాల ఆధారిత కోర్సులు వంటి సౌకర్యాలు విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రతి అర్హత గల విద్యార్థి ఉన్నత విద్యలో కొనసాగాలని విద్యార్థులకు సూచించారు. జిల్లావ్యాప్తంగా డిగ్రీ కళాశాల ప్రవేశాల ప్రచార కార్యక్రమాలు కౌన్సిలింగ్ సమావేశాలు, ప్రచార పత్రాల పంపిణీ కొనసాగించాలని కలెక్టర్ ప్రిన్సిపల్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. లక్ష్మి నర్సయ్య అధ్యాపకులు డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ పురుషోత్తం, డాక్టర్ మారుతి, మురళి, డాక్టర్ షుకుర్, డాక్టర్ నారాయణ , తదితరులు పాల్గొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆర్డీవో సురేష్, తహసిల్దార్ ఆరిఫోద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## పారిశ్రామిక సంస్థల సందర్శనలో విద్యార్థులకు ప్రాయోగిక అవగాహన

**జమ్మికుంట, మార్చి04 ( ప్రజాజ్యోతి ):**

ఇల్లందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పారిశ్రామిక సంస్థల సందర్శనలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని కాటన్ జిన్నింగ్ మిల్లులు, రైస్ మిల్లులు, ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట అగ్నిమాపక కేంద్రంలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కాటన్ మిల్లులో పత్తి శుద్ధి, వడపోత, నిల్వ విధానాలను పరిశీలించారు. రైస్ మిల్లులో వరి నుంచి బియ్యం తయారీ ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించారు. పరిశ్రమలలో పనిచేస్తున్న నిపుణులను ప్రశ్నిస్తూ పలు సందేహాలకు సమాధానాలు తెలుసుకున్నారు. కృషి విజ్ఞాన కేంద్రంలో సేంద్రియ ఎరువుల తయారీ విధానం, వాటి ప్రయోజనాలు, పంటల వైవిధ్యం, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై శాస్త్రవేత్తలు వివరించారు. అగ్నిమాపక కేంద్రంలో వేసవికాలంలో సంభవించే అగ్ని ప్రమాదాలు, గృహ గ్యాస్ సిలిండర్ ప్రమాదాల నివారణ చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన మెలకువలపై సిబ్బంది అవగాహన కల్పించారు..ఈ సందర్శన ద్వారా విద్యార్థులకు పారిశ్రామిక రంగం, వ్యవసాయం, విపత్తు నిర్వహణపై ప్రాయోగిక అవగాహన పెరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు తస్లీన్ నజ్మీన్, ఉపాధ్యాయులు చిటికెన వేణు, కే. శంకర్, కొండ సత్యం, జి. అన్నపూర్ణ, ఏం. ఐలయ్య, జి. లావణ్య, రామకృష్ణ, పరమేశ్వర్, దేవేందర్, కాటన్ మిల్లు యాజమాన్యం ఆకుల రాజయ్య, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త వెంకటేశ్వరరావు, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలకు చెక్

**అప్రమత్తతే రక్షణ**

**ఎన్ టి పి సి, మార్చి 4 (ప్రజాజ్యోతి):**

సైబర్ నేరాల నివారణకు ప్రజల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సైబర్ జాగృతి కార్యక్రమాలు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల పోలీసుల సమన్వయంతో మార్చి నెల మొదటి బుధవారం 'సైబర్ జాగృతి దివస్' సందర్భంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. డిజిటల్ యుగంలో వేగంగా పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయడం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. సైబర్ మోసాలు, ఫిషింగ్ కాల్స్, ఓటీపీలు పంచుకోవడం వల్ల కలిగే నష్టాలు, నకిలీ లింకులు, సోషల్ మీడియా మోసాలపై సమగ్ర



అవగాహన కల్పించారు. తెలియని నంబర్ల నుంచి వచ్చే కాల్స్, అనుమానాస్పద లింకులు, ఆకర్షణీయమైన ఆన్‌లైన్ ఆఫర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత బ్యాంకు వివరాలు, ఓటీపీలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ వెల్లడించరాదని స్పష్టం చేశారు. సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. సైబర్ భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రజల సహకారంతోనే సైబర్ నేరాలను సమర్థవంతంగా అరికట్టగలమని పోలీసులు తెలిపారు.



## డివిజన్ ప్రజలతో హోలీ సంబరాలు

**కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్**

ఎన్టిపిసి ,(ప్రజా జ్యోతి ), మార్చి 4 రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్‌లో హోలీ సంబరాలు ఉత్సాహంగా నిర్వహించారు. డివిజన్ ప్రజల మధ్యలోనే ఒకటవ డివిజన్ కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ రంగులు పూసుకుంటూ వేడుకల్లో పాల్గొన్నారు. మహిళలు, యువకుల కేరింతల నడుమ హోలీ వేడుకలు ఆనందోత్సాహాలతో కొనసాగాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హోలీ పండుగ సందర్భంగా డివిజన్ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ ప్రజల మధ్య కుటుంబసభ్యుల్లా కలిసి పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన భగవంతునికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్‌ఛార్జి గుర్రాల మల్లేష్ యాదవ్, ఒకటవ డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# బల్క సుమన్‌కు పెద్దపల్లిలో ఘన స్వాగతం

**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 4:**

జైలు నుంచి బెయిల్‌పై విడుదలైన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బల్క సుమన్కు పెద్దపల్లిలో ఘన స్వాగతం లభించింది. హైదరాబాద్‌కు వెళ్తున్న మార్గంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న ఆయనకు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సంఘీభావం తెలియజేస్తూ స్వాగతం పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇటీవల చెన్నూరు నియోజకవర్గంలోని కేతనపల్లి మున్సిపాలిటీలో జరిగిన మున్సిపల్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. చైర్మన్ ఎన్నికను ప్రభావితం చేయాలనే ఉద్దేశంతో అక్రమ కేసులు నమోదు చేసి సుమన్‌ను అదిలాబాద్ జైలుకు పంపినట్లు వారు పేర్కొన్నారు. స్వాగత కార్యక్రమం అనంతరం నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు దాసరి ప్రశాంత్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపుతో బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్ని కేసులు పెట్టినా వెనుకడుగు వేయబోమని, ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.



## చిన్న లింగాపూర్ గ్రామంలో

# బోరు మోటర్ ప్రారంభం

తంగళ్ళపల్లి మార్చి 4 (ప్రజా జ్యోతి)

తంగళ్ళపల్లి మండలం చిన్నలింగాపూర్ గ్రామంలోని 6వ వార్డులో తాగునీటి సమస్య పరిష్కారానికి మాజీ ఎంపిటిసి బైరినేని రాము చర్యలు తీసుకున్నారు. 2022-23 సంవత్సరానికి సంబంధించిన ఎంపిటిసి నిధులలో రూ.1,60,000 వ్యయంతో ఏర్పాటు చేసిన బోర్ మోటార్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాభివృద్ధి తన ప్రాధాన్యమని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. బోర్ మోటార్ ప్రారంభంతో ఆ ప్రాంత ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తగ్గనున్నాయని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జక్కుల రవి,వార్డు సభ్యులు అయిలాపురం చిరంజీవి,ఎల్లయ్య,బాలమల్లు,రాజశేఖర్,మురళి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# బద్దెనపల్లిలో ప్రారంభమైన వారాంతపు సంత

### వారాంతపు సంతను అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రారభించిన సర్పంచ్ సిలివేరి లావణ్య చిరంజీవి

తంగళ్ళపల్లి మార్చి 4(ప్రజా జ్యోతి)

గ్రామస్థుల సౌకర్యర్థం గ్రామంలోనే ప్రతి బుధవారం వారాంతపు సంత ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్న సర్పంచ్ చుట్టుపక్కల గ్రామాల రైతులు వారు పండించే కూరగాయలు తీసుకువచ్చి అమ్మాలని కోరిన సర్పంచ్ ఈ సంతను చుట్టుపక్కల గ్రామాల ప్రజల సైతం సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొలపురి నరేష్,సిలువేరి వరలక్ష్మి,శ్రీనివాస్,అవునురి స్వప్న,ఆంజనేయులు,మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ అంజయ్య గౌడ్,సిలివేరి నరసయ్య,ఆవునూరి వెంకటరాములు,కొక్కిరాల సూర్యారావు,ఆగం రావు,కిషన్ రావు,నక్క ప్రేమ్,రాజారాం,భాస్కర్,సంపత్,దేవయ్య,మిట్టపలి రాములు,రాజేశం,కనకరాజు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిసిహెచ్ఎస్ డాక్టర్ రవీందర్

గంభీరావుపేట మార్చి 4 (ప్రజా జ్యోతి):

గంభీరావుపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం రోజున డి సిహెచ్ఎస్ సిరిసిల్ల డా.ఎస్ రవీందర్ తనిఖీలు చేశారు. హాస్పిటల్ సంబంధించిన వివరాలుఅడిగితెలుసుకున్నారు. అనంతరం ఫార్మసీ ల్యాబ్, అన్ని రకాల రికార్డ్లను పరిశీలించి ,. ఇన్‌పేషెంట్ ఫార్మసీ ల్యాబ్ విభాగాలను మరియు రికార్డులను పరిశీలించారు.. వీరి వెంట హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.ఎన్ స్రూజన్ శ్రీవాస్తవ్, ఆఫీస్ స్టాఫ్ వెంకట్ రమణ తో పాటు హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.



## గూడెం గ్రామంలో ఘనంగా

# శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

ముస్తాబాద్, మార్చ్ 4 (ప్రజా జ్యోతి):



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలోని శ్రీ అందాల్ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో ఏడవ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయ కమిటీ శాశ్వత గౌరవ అధ్యక్షులు శ్రీ చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు, చైర్మన్ గంభీరావుపేట రాజమణి, బాలమల్లు ఆలయ కమిటీ పాలకవర్గం మరియు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఈ బ్రహ్మోత్సవాలు ఈ నెల 2వ తేదీ నుండి 7వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.

మూడవ రోజు స్వామివారికి అష్టోత్తర శతకలాభిషేకం (108), నిత్య సుదర్శన వాహనం, అభిషేకం, హోమం, పూర్ణాహుతి, బలిహరణం, తీర్థప్రసాదం వంటి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు మాట్లాడుతూ, లోకనాయకుడైన శ్రీ వెంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం రేపు గురువారం నిర్వహించనున్నట్లు తెలిపారు. శ్రీ అందాల్ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాలు, మండలాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత దాతలు సరిత రమాపతిరావు, బైరనేని వెంకటేశ్వరరావు, శ్రుతి, ఆలయ కమిటీ చైర్మన్ బాలమల్లు, విద్యాసాగర్ రావు, మాజీ ఎంపీటీసీలు చిట్నేని శ్రీనివాసరావు, ఎల్లా గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్టిని అంజన్ రావు, బొంపల్లి సురేందర్రావు, బొప్ప శంకర్, గిరి, తిరుపతి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. "అందాల్ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు భక్తుల సహకారంతో వైభవంగా జరుగుతున్నాయి. రేపు నిర్వహించనున్న కళ్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారి దివ్య ఆశీర్వాదాలు పొందాలని కోరుతున్నాము."



# శ్రీ గట్టుమల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాల్లో గంగస్నానానికి సర్పంచ్ సహాయం

### ఐదు సంవత్సరాల ఉత్సావాల ఖర్చులకు హామీ సర్పంచ్ పసునూటి శ్రీనివాస్

జమ్మికుంట, మార్చి04 ( ప్రజాజ్యోతి ):



ఇల్లందకుంట మండలం మల్లన్నపల్లి గ్రామంలో స్వయంభుగా వెలిసిన శ్రీ గట్టుమల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే గంగస్నానం కార్యక్రమానికి వచ్చే ఐదు సంవత్సరాలపాటు అయ్యే అన్ని ఖర్చులను తానే భరిస్తానని మల్లన్నపల్లి సర్పంచ్ పసునూటి శ్రీనివాస్ తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో నిర్వహించే గంగస్నానం మహోత్సవం అత్యంత విశిష్టమైందని, ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహాలను తీసుకుని భక్తులు పవిత్ర క్షేత్రమైన కాళేశ్వరంకు వెళ్లడం అనాదిగా కొనసాగుతున్న సంప్రదాయం అని పేర్కొన్నారు. గంగస్నానం ద్వారా గ్రామానికి శాంతి, సౌభాగ్యం, సస్యశ్యామలం కలుగుతాయని భక్తుల నమ్మకం అని చెప్పారు. ఈ పుణ్యయాత్రలో పాల్గొనే భక్తుల రవాణా, భోజన ఖర్చులను భరించడం అభినందనీయమని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. దేవస్థానం అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని పేర్కొన్నారు. మార్చి 15న నిర్వహించనున్న జాతరలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ పెద్దలు కోరారు.



## ప్రధానోపాధ్యాయురాలకు

# సన్మానం

వేములవాడ,మార్చి,4:ప్రజాజ్యోతి.

పి. ఎం. శ్రీ. పాఠశాల, చందుర్తి, విద్యార్థులుక్విజ్, పోటీలో విజయం సాధించినదుకు, మండలం స్థాయిలో గెలిపోంది నందున ప్రధానోపాధ్యాయురాలుకు, విద్యార్థులకు మంచి తర్ఫీదునివ్వడంలో శ్రద్ధ చూపినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, వేముల. సుజాత గారిని చందుర్థి మండల అసోసియేషన్,సభ్యులు,ఘనంగా సన్మానించారు.. ఈసందర్భంగా ఆ సంఘ అద్యక్షులు సింగిరెడ్డి. జలందర్రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను మహోన్నతులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని క్రమశిక్షణా విలువలుగ్యాణసముపార్జన కలిగిన ఉన్నతమైన ఆలోచనలు చదువు పట్ల జిజ్ఞాష కలిగినవారే మంచి విద్యార్థులుగా ఔతారని అన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు కటుకూరి. ముఖేష్, గడప. రఘుపతి రావు, రాకం.రవికుమార్, ప్రసాద్, మమత, స్వప్న, శైలజ ఉన్నారు

# పాత లైసెన్స్ కార్డ్స్ డాటా ఎంట్రీలో జాప్యం

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చ్ 4 ( ప్రజాజ్యోతి )



రాజన్న సిరిసిల్ల రవాణా శాఖ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ లో ఉన్న సిబ్బంది పాత లైసెన్స్ ల డాటా ఎంట్రీ చేయడంలో జాప్యం చేస్తున్నారు లైసెన్స్ రెన్యువల్ స్లాట్ బుకింగ్ లో సారథి లో లైసెన్స్ వివరాలు కనిపించడం లేదు ఎన్ని సార్లు అప్లికేషన్ ఇచ్చిన గాని డేటా ఎంట్రీ లో నిర్లక్ష్యం వహిస్తున్నారు అలాగే పర్మిట్ లు ఆర్ సి లు డెలివరీ లో తీవ్ర జాప్యం చేస్తున్నారు సంబంధిత జిల్లా రవాణా అధికారి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ పనుల్లో జరిగే జాప్యం పై దృష్టి సాధించాలని వాహన యజమానులు కోరుతున్నారు.

## ఉపాధి హామీ కూలీలపై తేనెటీగల దాడి

**మేటుతో సహా తొమ్మిది మందిపై దాడి**



కోనరావుపేట: మార్చి.04 (ప్రజా జ్యోతి) కొనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలోని సర్వాయి చెరువు ప్రాంతంలో ఉపాధి హామీ కూలీలు కాలువ పనులు చేస్తున్న సమయంలో అక్కడే ఉన్న తేనెటీగలు ఒక్కసారిగా కూలీలపై దాడి చేయడంతో గ్రామానికి చెందిన 9 మంది కూలీలు పులిపాలవ్వ, తాళ్లపల్లి దేవవ్వ, రాజయ్య, నరసవ్వ, రాజమణి, భూమయ్య, రాములు ,పరశురాములు,పై దాడి చేయడంతో సిరిసిల్లలోని ఏరియా ఆసుపత్రికి తరలించారూ. విషయం తెలుసుకున్న ప్రజా ప్రతినిధులు గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య ,వైస్ చైర్మన్,



తాళ్లపల్లి ప్రభాకర్ ,సర్పంచ్ సింగం శ్రీహరి, సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి వెళ్లి గాయపడిన కూలీలను పరామర్శించారు అతని వెంట ఉప సర్పంచ్ లంబరాజు,కొనరావుపేట సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బండ నరసయ్య యాదవ్, ఏపీఎం శ్రీనివాస్ తిరుపతి . తదితరులు ఉన్నారు.

## వార్డు సభ్యులు విధులు సక్రమంగా నిర్వహిస్తే అభివృద్ధి సాధ్యం

**ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి.**



కాల్వ శ్రీరాంపూర్ మార్చి 4 (ప్రజా జ్యోతి) వార్డు సభ్యులు తమ విధులు బాధ్యతగా నిర్వహిస్తే గ్రామాల అభివృద్ధి త్వరగా. చెందుతాయని. ఎంపీడీవో కర్రికోట రామ్మోహన చారి వార్డు సభ్యులకు సూచించారు. కాల్వ శ్రీరాంపూర్. మండల కేంద్రంలోని. మండల పరిషత్ సమావేశం మందిరంలో. అంకంపల్లె. ఆసన్న పల్లె. గంగారం . జాఫర్ఖాన్పేట్. కూనారం .లక్ష్మీపురం. మడిపల్లి .మడిపల్లి కాలనీ. మంగపేట .పెద్దంపేట్. పెగడపల్లి .వెన్నంపల్లి. గ్రామాల్లోని వార్డు సభ్యులకు శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. పలు సూచనలు ఇచ్చారు. రిసోర్స్ పర్సన్ లు. వెంకటేష్. సందీప్. ప్రసాద్ లు. విధులు బాధ్యతల ను వివరించారు.ఈ కార్యక్రమంలో. ఎంపీ ఓ హరి పు మహ్మద్. సూపరింటెంట్ శ్రీధర్. సీనియర్ అసిస్టెంట్ రంగు రవి. జూనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి. టైపిస్టు లక్ష్మణ్. వివిధ గ్రామాల గ్రామ సెక్రెటరీ లు. వార్డు సభ్యులు తదితరులు. పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి- 4:



జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం  ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ కుటుంబ ప్రయోజనం పథకం () నో అర్హులైన వారు పంచాయతీ కార్యదర్శి, ఎంపిడిఓ కార్యాలయం,  తహసిల్దార్ కార్యాలయం లేదా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. బి.పి.ఎల్ కుటుంబాలలో కుటుంబాన్ని పోషించే ప్రధాన వ్యక్తి 18 నుంచి 60 సంవత్సరాల వయసు గలవారు మరణిస్తే వారు కుటుంబానికి ఈ పథకం కింద 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు.  ఈ పథకానికి సంబంధించి  మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఎటువంటి ఇతర ఆర్థిక సహాయాలు అందకుండా ఉండాలని , అప్పుడే ఈ పథకం అమలు అవుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో ఘనంగా ముత్యాల పోచమ్మ వేడుకలు



పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 4 (ప్రజాజ్యోతి): పెద్దపల్లి పట్టణంలోని రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో ముత్యాల పోచమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ కమిటీ ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఐక్యంగా పాల్గొన్నారు.

డప్పు సప్పుల నడుమ భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, య-ువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సాంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన ఈ వేడుకలు కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి. స్థానికులు ఐకమత్యంతో పాల్గొనడం విశేషంగా నిలిచింది.

## కాకతీయ కాలువ ద్వారా 5వ విడత సాగునీటి విడుదల ప్రారంభం



పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 4 (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వ నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శ్రీరాం సాగర్ ప్రాజెక్టు అనుబంధమైన కాకతీయ కాలువ ద్వారా డి-83, డి-86 కాలువలకు 5వ విడత సాగునీటి విడుదల మార్చి 1న ప్రారంభమైనట్లు జిల్లా ఇరిగేషన్ అధికారి తెలిపారు. ఈ విడతలో మార్చి 9 వరకు మొత్తం 8 రోజులపాటు నీటి విడుదల కొనసాగనుంది. పెద్దపల్లి జిల్లాలోని ఆయా కాలువల చివరి భాగాల వరకు సాగునీరు చేరేలా నీటిపారుదల శాఖ సిబ్బంది కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు శాఖ సిబ్బందికి సహకరించి, విడుదలైన నీటిని సక్రమంగా వినియోగించుకుని తమ పొలాలకు సాగునీరు అందించుకోవాలని జిల్లా ఇరిగేషన్ అధికారి విజ్ఞప్తి చేశారు.

## బీటీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టేకు మంచాల బహుకరణ

ఇల్లంతకుంట, మార్చి 4 (ప్రజా జ్యోతి): ఇల్లంతకుంట మండలంలోని వెల్జీపూర్ గ్రామానికి చెందిన పేద కుటుంబం తాడురి దుర్గయ్యలక్ష్మి దంపతుల కుమార్తె అనూష వివాహం సందర్భంగా రూ.10వేల విలువైన టేకు మంచాలను బహుమతిగా అందజేశారు.ఈ సహాయ కార్యక్రమాన్ని బి టి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బెంద్రం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబాల కుమార్తెల వివాహాలకు కళ్యాణ కానుకలు, అవసరమైన సహాయాలు నిరంతరం అందిస్తామని తెలిపారు. గ్రామాల్లోని యువకులు, సేవా ప్రతినిధులు అవసరమైన సమాచారం అందించాలని కోరారు. ఈ పుణ్యశుభ సహాయ కార్యక్రమంలో ఫౌండేషన్ సేవా ప్రతినిధులు బొల్లారం ప్రసన్న కుమార్, చిట్యాల శ్రీనివాస్, బొల్లారం పరశు రాములు, వర్కోలు వెంకటేష్, తదూరి రాజయ్య, వర్కోలు అజయ్, తదూరి అనిల్, పందిళ్ల అశోక్, సంగేపు లింగం, జక్కుల బలయ్య, తదూరి శివ, తదూరి వేణు, సంగేపు సాయి చరణ్, ఎడ్ల శంకరయ్య, సంగేపు నరేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు ఫౌండేషన్ సేవలను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

